సమగ్ర ఓటరు జాబితాకు సహకరించాలి

■ జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

నిర్మల్ టౌన్, జనవరి 31 : సమగ్ర ఓటరు జాబితాకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ పేర్కొన్నారు. కలెక్టర్‌కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రూపొందించే ఓటరు జాబితాపై రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఓటరు జాబితాను సమగ్రంగా తయారు చేసి గ్రామ పంచాయతీల్లో ప్రజలకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, మార్పులు, చేర్పుల అభ్యంతరాలు, కొత్త ఓటరు నమోదు అభ్యంతరాలను త్వరగా పరిష్కరించి సమగ్రమైన ఓటరు జాబితాను రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, ఆర్డీవో రత్నకల్యాణి, తదితరులు పాల్గొన్నారు.

సమీక్ష చేస్తున్న జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

రేపు సమీక్షా సమావేశం

నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఫిబ్రవరి 2న ఓటరు జాబితా సవరణ 2024పై సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి ఆదిలాబాద్, కుమ్రంభీం, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ప్రభుత్వ సంస్థల ప్రత్యేక కార్యదర్శి లక్పతినాయక్ హాజరుకానున్నారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, రిటర్నింగ్ అధికారులు పూర్తి నివేదికతో హాజరుకావాలన్నారు.

నర్సారెడ్డి మరణం తీరని లోటు

నిర్మల్ అర్బన్, జనవరి 31 : మాజీ మంత్రి పీ నర్సారెడ్డి మరణం రాష్ట్రానికి తీరని లోటని నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఈశ్వర్, కౌన్సిల్ సభ్యులు నర్సారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మంచి నాయకుడిని కోల్పోయిందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కౌన్సిలర్లు అయ్యన్నగారి రాజేందర్, నేరేళ్ల వేణు, లక్కాకుల నరహరి, గండ్రత్ రమణ, ముజాయిద్, షేక్ సాజిద్, అడ్వ పోశెట్టి, నర్సాగౌడ్, అన్వర్ పాషా, సలీం, మాజీ దుద్దీన్, మజర్ తదితరులు పాల్గొన్నారు.

నర్సారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, కౌన్సిల్ సభ్యులు

జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలకు చెక్

ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎస్పీ జానకీ షర్మిల

సోన్, జనవరి 31 : వాహనదారులు జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చని జిల్లా ఎస్పీ జానకీ షర్మిల పేర్కొన్నారు. బుధవారం నిర్మల్ మండలంలోని అక్కాపూర్ గ్రామంలోని పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డుపై వాహనం నడిపేట ప్పుడు నిబంధనలు పాటించాలని సూచించారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని తెలిపారు. అక్కాపూర్ గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినందుకు గ్రామస్తులను అభినందించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడుపాలని సూచించారు. డీఎస్పీ గంగారెడ్డి, జిల్లా రవాణాశాఖ అధికారి అజయ్ కుమార్ రెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు నర్స య్య, పీఏసీఎస్ చైర్మన్ బోండ్ల గంగాధర్, సర్పంచ్ సుజాత పోశెట్టి, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ చంద్రమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న సర్పంచ్‌ల పదవీ కాలం

నిర్మల్ టౌన్, జనవరి 31 : సర్పంచ్‌ల పదవీకాలం గురువారంతో ముగియనుంది. నిర్మల్ జిల్లాలో 18 మండలాల పరిధిలో 396 గ్రామ పంచాయతీలున్నాయి. సర్పంచ్‌ల పదవీకాలం ఐదేళ్లు పూర్తయింది. గ్రామా లకు అభివృద్ధికి బీఆర్ఎస్ సర్కారు అనేక పథకాలను అమలు చేసింది. ఇందులో గ్రామానికొ డంప్ యార్డులు, శ్మాశన వాటిక, హరిత హారం, నర్సరీ, రైతు వేదికల వంటి పథకాలు ప్రజల్లో మంచి ఆదరణ పొందాయి. శుక్రవారం నుంచి నిర్మల్ జిల్లాలోని అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పరిపాలన ప్రారంభం కానున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీలత తెలిపారు.

పార్డి(బీ) శివారులో చిరుత సంచారం

కుభీర్, జనవరి 31 : మండలంలోని పార్డి(బీ) అటవీ ప్రాంతానికి సమీపంలోని గ్రామ శివారులో చిరుత సంచరించింది. బుధవారం రైతులు చూసి భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే గ్రామానికి చేరుకుని ఈవిషయాన్ని అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అటవీశాఖ అధికారులు ఎస్వో, కోటేశ్, బీట్ అధికారులు, హరిలత, గంగారాం వచ్చి అడుగులను గుర్తించి అక్కడ సీసీ కెమెరాను అమర్చారు. రైతులెవరూ పంటలకు విద్యుత్‌షాక్ కోసం కరెంటు తీగెలను అమర్చవద్దని సూచించారు.

విద్యార్థులకు వైద్యశిబిరం

నిర్మల్ టౌన్, జనవరి 31 : నిర్మల్ పట్టణంలోని శాంతినికేతన్ బీసీ గురుకుల పాఠశాలలో బుధవారం విద్యార్థులకు వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో పిల్లలకు రక్తన మూనా పరీక్షలు జరిపి ఆరోగ్యసూత్రాలను వివరించారు. రక్తహీనతతో బాధపడుతున్న వారికి ఎక్కువగా పోషకాహారం అందించాలని వైద్యులు సూచించారు. వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రిన్సిపాల్ మోహన్, ఏటీపీ సౌమ్య ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

విద్యార్థులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు →

హైదరాబాద్ వెళ్లిన స్టాఫ్‌నర్సులు

హైదరాబాద్ వెళ్తున్న వైద్యాధికారులు, స్టాఫ్‌నర్సులు

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 31 : నిర్మల్ జిల్లా నుంచి కొత్తగా ఎంపికైన 161 మంది స్టాఫ్ నర్సులు బుధవారం హైదరాబాద్‌కు వెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సమావేశం ఉండడంతో జిల్లా నుంచి స్టాఫ్‌నర్సులు సమావేశానికి తరలివెళ్లారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఐదు వాహనాలు ఏర్పాటు చేశారు. జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్, ఉప వైద్యాధి కారులు రాజేందర్, హిజ్రిస్ గౌరి, ప్రోగ్రాం అధికా రులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేస్తేనే సమగ్రాభివృద్ధి

■ ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావుపటేల్

తానూర్, జనవరి, 31 : ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావుపటేల్ సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ జెల్లావార్ చంద్రకాంత్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనకు కార్యాలయపు సిబ్బంది, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, ఎంపీటీసీలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తెచ్చి వెంటనే పరిష్కరించాలన్నారు. సర్పంచ్‌లకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు అందేలా చూస్తానని పేర్కొన్నారు. కొన్ని పాఠశాలలు విద్యాధికారి నిర్లక్ష్యం వల్ల సరిగా నడవడం లేదని మొగిలి ఎంపీటీసీ లక్ష్మణ్, బెల్‌తరోడ సర్పంచ్ గోపసాయినాథ్, దాగాం సర్పంచ్ సావిత్రబాయి సభ దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ బాశెట్టి సాగరాబాయి, ఎంపీడీవోశ్రీనివాస్‌రావు, తహసీల్దార్ లింగమూర్తి, హంగిర్గా సొసైటీ చైర్మన్ నారాయణ్ రావుపటేల్, ఎంపీవో మోహన్‌సింగ్, విద్యుత్ శాఖ ఏఈ జాదవ్ ప్రదీప్, పశువైద్యాధికారి గోపాల్ మహాజన్, వ్యవసాయ శాఖ అధికారి గణేశ్, మండల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పవార్ రామారావుపటేల్

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

■ నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

లక్ష్మణచాంద, జనవరి 31 : గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీపీ పద్మ రమేశ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మొదటగా ప్రజా గాయకుడు గద్దర్ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎజెండాలోని అంశాలపై చర్చించారు. మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, మత్స్యశాఖ, రెవెన్యూ, ఆర్టీసీ, అటవీ, తదితర శాఖలపై వివరాలను ఎమ్మెల్యే తెలుసుకున్నారు. గ్రామాల్లో ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా నీటిని అందించాలన్నారు. ఎంపీడీవో శేఖర్, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

అధికారితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడి

సృజనాత్మకత పెంపొందించేందుకే టాలెంట్ టెస్ట్

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు →

ఖైంసా, జనవరి 31 : విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లు చాలా ఉపయోగపడుతాయని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ రావు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఖైంసా మండల స్థాయి చెకుముఖి సైన్స్ టాలెంట్ పరీక్షలు నిర్వహించారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగాధర్, ఉపాధ్యక్షులు భోజారెడ్డి, ఉపాధ్యాయులు బల్స గజ్జారాం, పిప్పెర శ్రీనివాస్, దేవీదాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

సోన్‌లో..

సోన్, జనవరి 31: సోన్‌తో పాటు పాక్‌పట్ల, మాదాపూర్, న్యూవెల్మల్ బొప్పారం, వెంగ్వాపేట్, చిట్యాల్, జాఫ్రాపూర్, తదితర పాఠశాలల్లో 8, 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు చెక్‌ముఖి పరీక్షలు నిర్వహించారు. నిర్వాహకులు నర్సయ్య, అశోక్‌కుమార్, కొండా రాములు పాల్గొన్నారు.

కుభీర్‌లో..

కుభీర్, జనవరి 31 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెకుముఖి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. కుభీర్ పాఠశాలకు చెందిన అక్ష్య, పవన్ కల్యాణ్, ధనశ్రీ విజేతలుగా నిలిచారు. పాఠశాల హెచ్ఎం జే సాయన్న, ఉపాధ్యాయులు మలేగావ్, హెచ్ఎం పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

దస్తురాబాద్‌లో..

దస్తురాబాద్, జనవరి 31 : మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి చెక్‌ముఖి పరీక్షలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. జడ్పీ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం జొన్నల రవీందర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్,కోటేశ్, శోభన్, నవీన్, రవీందర్, సుగుణాకర్, చందులాల్,తదితరులు పాల్గొన్నారు.

పెంబిలో..

పెంబి, జనవరి 31 : మండల స్థాయిలో నిర్వహించిన చెకుముఖి టాలెంట్ టెస్ట్‌లో మందపల్లి కేజీబీవీ విద్యార్థులు ప్రతిభ చూపారు. పదో తరగతి విద్యార్థి అభిఘ్ను, 8వ తరగతి విద్యార్థులు వర్షిణి సాయిశృతి జిల్లా స్థాయి టాలెంట్ పోటీలకు ఎంపికయ్యారు.

సోన్‌లో..

సోన్, జనవరి 31 : ఆయా గ్రామాల్లో గల పాఠశాలలో బుధవారం చెక్‌ముఖి పోటీలను నిర్వహించారు. 8, 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. నర్సయ్య, అశోక్ కుమార్, కొండా రాములు పాల్గొన్నారు

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319428-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ఘనంగా గద్దర్ జయంతి

గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

నిర్మల్ టౌన్, జనవరి 31: నిర్మల్ జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవో కార్యాలయంలో గద్దర్ జయంతిని ఘనంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు డీ రాములు, వెంకటస్వామి, శ్రీనివాస్, వసంత్,పురుషోత్తమ్, సంతోష్, రవి, లక్ష్మణ్ చరణ్, గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

అందరి సహకారంతోనే అభివృద్ధి

ముధోల్, జనవరి 31 : ప్రజలందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమైందని ముధోల్ సర్పంచ్ రాజేందర్ పేర్కొన్నారు. ముధోల్‌లోని గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవీ కాలం ముగిసిన సందర్భంగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీ ఈవో పోతన్న యాదవ్, సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాతో ఘనంగా సత్కరించారు.

గ్రామస్తుల తోడ్పాటు మరువలేనిది

మామడ, జనవరి 31 : ఐదేళ్లు గ్రామాభివృద్ధికి ప్రజలు అందించిన తోడ్పాటు మరవలేనిదని సర్పంచ్ హన్మగౌడ్, ఉప సర్పంచ్ కళావతి పేర్కొన్నారు. పంచాయతీ సభ్యుల పదవీకాలం ముగియడంతో బుధవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డులను సన్మానించారు. ఎంపీడీవో రమేశ్, ఎంపీవో గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శి రవి ఉన్నారు.

కుభీర్‌లో..

కుభీర్, జనవరి 31 : కుభీర్ సర్పంచ్ మీరా విజయ్‌కుమార్‌తో పాటు వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బందిని వైస్ ఎంపీపీ మోహియోద్దీన్ ఆధ్వర్యంలో సత్కరించారు. పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, విఠలేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ నారా పరశురాం, కారోబార్ బాబు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇష్టం వచ్చినట్లు పనులు చేయవద్దు

మాట్లాడుతున్న డీఆర్డీవో విజయలక్ష్మి

ఖానాపూర్ రూరల్, జనవరి 31 : ఉపాధి హామీలో ఇష్టం వచ్చినట్లు పనులు చేయవద్దని, అధికారులు పనికి వచ్చే వాటిని డీఆర్డీవో విజయలక్ష్మి తెలిపారు. ఖానాపూర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజా వేదికలో పాల్గొన్నారు. ఈ తనిఖీల్లో మొత్తం ఉపాధి పనులు రూ.4 కోట్ల 54 లక్షలతో పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్డీవో మాట్లాడారు. అటవీ ప్రాంతంలో రూ. 86,68,541లతో చేపట్టిన పనులకు ఏలాంటి రికార్డులు లేవన్నారు. పంచాయతీ రాజ్ శాఖ లో చేపట్టిన రూ. 46,18,411కు రికార్డులను ఇవ్వలేదన్నారు. రికవరీ రూ. 55114 చేయాల్సి ఉందని తెలిపారు. హెచ్ ఆర్ మేనేజర్ సుధాకర్, ఎస్‌టీఎం దత్తు, అంబుడ్స్‌మెన్ నవీన్. ఎస్ఆర్పీ తిరుపతి, ఎంపీపీ మోహిద్, వైస్ ఎంపీపీ వాల్‌సింగ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నూతన జీపీ భవనాలు ప్రారంభం

సారంగాపూర్, జనవరి 31 : మండలంలోని యాకర్‌పల్లి, కుప్టి, బీరవెల్లి గ్రామాల్లో రూ. 66 లక్షల అంచన వ్యయంతో నూతనంగా నిర్మించి గ్రామపంచాయతీ భవనాలను బుదవారం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వమే ప్రతి ఏటా గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేసి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుందన్నారు. జడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, ఇంచార్జీ ఎంపీపీ పతాని రాధ, సర్పంచ్‌లు రమణ, రవీందర్‌రెడ్డి, డీఈ తుకారం, ఎంపీడీవో సరోజ, కరిపె విలాస్, నాయకులు వడ్డె రాజేందర్‌రెడ్డి, సాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

నర్సారెడ్డి సేవలు మరవలేనివి

సోన్, జనవరి 31 : పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి నర్సారెడ్డి సేవలు మరవలేనివని బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నర్సారెడ్డి అస్థికలను సోన్ గోదావరిలో కలపడానికి వచ్చిన ఆయన కుమారులు సుదర్శన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కృష్ణప్రసాద్‌రెడ్డి, మాజీ చైర్మన్ దశరథ్ రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

నేటి నుంచి పత్తి కొనుగోళ్ల బంద్

నిర్మల్ టౌన్, జనవరి 31 : నిర్మల్, ఖైంసా, కుభీర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో గురువారం నుంచి ఈనెల 4 వరకు పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వక్ అహ్మద్ తెలిపారు. రైతులు ఈ విషయాన్ని గమనించి పత్తిని మార్కెట్‌కు తీసుకురావద్దని సూచించారు. ఈనెల 5న తిరిగి ప్రారంభిస్తామని తెలిపారు.

అప్రమత్తంగా ఉండాలి

నిర్మల్ అర్బన్, జనవరి 31 : విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని షీటీం ఎస్ఐ సుమాంజలి పేర్కొన్నారు. బుధవారం నిర్మల్‌లోని ఈద్గాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో షీటీం సిబ్బంది విద్యార్థుల, మహిళల రక్షణపై అవగాహన కల్పించారు. షీటీం కానిస్టేబుల్ రమాదేవి, మహిళా హోంగార్డు రమాదేవి తదితరులున్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

నిర్మల్ అర్బన్, జనవరి 31 : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పట్టణ సీఐ పురుషోత్తం సూచించారు. బుధవారం నిర్మల్‌లోని బంగల్‌పేట్ కాలనీలో ప్రజలకు మత్తు పదార్థాల నిషేధంపై అవగాహన కల్పించారు. ఎస్ఐ రాజేశ్వర్, ఏఎస్ఐ బాబారావు పాల్గొన్నారు. సోఫీనగర్ కాలనీలో అక్రమంగా నిల్వ ఉంచిన 9 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని బుదవారం పోలీసులు పట్టుకున్నారు.

భూమి పూజ

ముధోల్, జనవరి, 31 : బుధవారం ముధోల్‌లోని నయాబాది చౌరస్తాలో కేంద్ర మాజీ మంత్రి పుంజాల శివ శంకర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ చేశారు. టీఎంకే ఉద్యోగ సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు గంగాధర్, కార్యదర్శి శ్రీనివాస్, రిసెర్చ్ స్కాలర్ సీహెచ్ లక్ష్మీ నారాయణ, తాలుకా అధ్యక్షుడు రోళ్ల రమేశ్, ముధోల్ సర్పంచ్ రాజేందర్, వీడీసీ సంఘం అధ్యక్షుడు నారాయణ, నాయకులు సుదర్శన్, కిషన్ పతంగేతో పాటు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు విద్యార్థుల పాదపూజ

తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహిస్తున్న విద్యార్థులు

కుంటాల, జనవరి 31 : గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ రవీంద్ర వర్మల సహకారంతో బుధవారం పెంచికల్‌పాడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మాతృ వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. ఎంఈవో ముత్యం, ప్రధానోపాధ్యాయుడు ఎల్లన్న, కాంప్లెక్స్ హెచ్ఎం రాజేశ్వర్, ఎస్ఎంసీ చైర్మన్ బాబారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమ్మెకు అధికారులు సహకరించాలి

నిర్మల్ టౌన్, జనవరి 31 : దేశంలో మోదీ ప్రభుత్వం విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న చేపట్టిన కార్మికుల సమ్మెకు సహకరించాలని కోరుతూ బుధవారం ఐసీడీఎస్, వైద్య శాఖ అధికారుకులు సమ్మె నోటీసు అందించినట్లు ఆశ కర్యకర్తలు తెలిపారు. నాయకులు సుజా త, చంద్రకళ, సుగుణ, గంగామణి, తదిత రులు పాల్గొన్నారు.

సమ్మె చేస్తామని జీపీ వర్కర్ల వినతి

ఖానాపూర్, జనవరి 31 : తాము సమ్మె చేపడుతామని ఖానాపూర్ మండల జీపీ వర్కర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఖానాపూర్‌లో ఎంపీడీవో బాల మల్లేశంకు సమ్మె పత్రాన్ని అందజేశారు. వర్కర్లు శేఖర్, నాగరాజు, లక్ష్మణ్, స్వామి, రవి, రాజేశ్వర్, సురేశ్ పాల్గొన్నారు.

ఉత్తమ కార్మికులకు సన్మానం

నిర్మల్ టౌన్, జనవరి 31 : నిర్మల్ మున్సిపాలిటీ పరిధిలో ఉత్తమ కార్మికులుగా ఎంపికై కలెక్టర్ నుంచి అవార్డు అందుకున్న కార్మికులు శ్రీనివాస్, శివ్వమ్మ, పోసాని, రాజమణి, సుశీలకు సీఐటీయూ ఆధ్వ ర్యంలో బుధవారం మున్సిపల్ కార్యాల యంలో సన్మానించారు. నాయకులు కిషన్, పోశెట్టి, సుజాత, రాజమణి, తిలక్, అతిక్, తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత..

ఫిబ్రవరి 16న నిర్వహించే భారత సడక్ బంద్‌కు ప్రజలు, అధికారులు సహకరించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నాయకులు రమేశ్, డీఈవో రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొంటున్నందున సహకరించాలని విన్నవించారు.

వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి

దస్తురాబాద్, జనవరి 31 : వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని కార్యదర్శులను ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ ఈ సమావేశంలో ఎంపీవో అనిల్ కుమార్, ఏపీవో రవి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.